



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 236 | ది. 24-11-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

● మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన

**అమరావతి,నవంబర్ 23 (వార్తాప్రభ) :** అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సీఎం....ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మానవసేవ మాధవ సేవ శ్రీసత్యసేవ సేవలు ఆదర్శనీయం



● రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



**పుట్టపర్తి,నవంబర్ 23 (వార్తాప్రభ) :** శ్రీసత్యసేవ సేవలుఆదర్శనీయం అని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని ప్రశాంతి నిలయమునందు శ్రీ సత్య సాయి బాబా 99 జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా గవర్నర్ పాల్గొన్నారు. అంతకుమునుపు శ్రీ సత్య సాయి సమాధిని రాష్ట్ర గవర్నర్ సందర్శించారు. కుశ్వంత్ హాలులో శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, ట్రస్ట్ అధికారి రత్నాకర్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, బిజెపి ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ బాబా చేపట్టిన సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలస్తాయన్నారు. మానవసేవే మాధవ సేవ అని బోధించిన సత్యసాయి సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. మన గొప్ప దేశం బహుళ విశ్వాసాల గొప్ప సాంస్కృతిక సంప్రదాయాన్ని కలిగి ఉంది. మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు & సాధువులు ఉన్నారు. మన కాలంలో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సుసంపన్నమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలో చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన ఒక అద్భుతమైన ఉదాహరణ. ఎప్పుడూ ఆధ్యాత్మికతను ప్రజా సంక్షేమం వైపు మళ్ళించారు. అతను ఏ కొత్త మతాన్ని బోధించలేదు, కానీ మతాల శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించాడు. ఈరోజు శ్రీ సత్యసాయి ప్రేమధారు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయినట్లు నాకు తెలియజేసారు. ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పు. బాధ్యతాయుతమైన సంస్థగా, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్, "శ్రీ సత్యసాయి ప్రేమ తరు" పేరుతో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది సాయి భక్తులందరూ 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడానికి మరియు పెంచడానికి కట్టుబడి ఉన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో. ఈ కార్యక్రమం అంతా విజయవంతం కావాలనికోరుకుంటున్నాను. సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్‌ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం (డొక్కా సీతమ్మ మధ్యాన్న బడి భోజనం) కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం గురించి కూడా ఇక్కడ నేను తప్పనిసరిగా ప్రస్తావించాలి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మార్గదర్శకత్వంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు ఇతర ఉచిత సేవల రంగాలలో సేవా కార్యక్రమాలు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా మానవాళిపై గొప్ప ప్రభావాన్ని చూపుతున్నాయి. సాంఘిక సంరక్షణ రంగంలో, భగవాన్ బాబా తన తెలివైన దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని దీర్ఘకాలిక కరువు పీడిత ప్రాంతాలలో కూడా ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందేలా చూశారు. 1600 గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందించడం వల్ల మూడు మిలియన్ల జనాభాకు దాదాపు రూ. 550 కోట్లు.తమిళనాడు రాష్ట్రంలో, ట్రస్ట్ ద్వారా తెలుగు గంగ కాలువ ఆధునికీకరణ రూ. 250 కోట్లతో చెన్నై నగరానికి తాగునీరు అందేలా చేసింది. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 ఇళ్లను కూడా నిర్మించింది. ట్రస్ట్ అనేక విపత్తు సహాయక చర్యలను కూడా చేపట్టింది.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రారంభించిన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ & శ్రీ సత్యసాయి సేవా సంస్థలను స్థాపించడం ద్వారా బాబా సేవా కార్యక్రమాలను సంస్థాగతీకరించారని తెలుసుకున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ప్రారంభించింది. శ్రీ స్పోర్ట్ ఆ సత్యసాయి మిత్ర సోలార్ పవర్ ప్రాజెక్ట్' 6100 కే డబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్, శ్రీ సత్యసాయి అనుబంధ సంస్థల యొక్క విద్యుత్ అవసరాలను తీర్చడానికి భారతదేశంలో ఒక ఎన్.జి. ఓ.ద్వారా అటువంటి అతిపెద్ద ప్రాజెక్ట్ అని చెప్పబడింది, ఇది అందరికీ అనుకరణకు అర్హమైనది. భగవాన్ శ్రీ సాయిబాబా నిజంగా ప్రేమ స్వరూపుడు! అతను ఇలా అంటాడు, "దేవుడు ప్రేమబీ ప్రేమతో జీవించండి" మరియు "రోజును ప్రేమతో ప్రారంభించండి" అని మనలను ఉద్బోధిస్తుంది.

# దేశవ్యాప్తంగా బిజెపి ప్రభంజనం

## జార్ఖండ్, వయనాడ్ లో కాంగ్రెస్ కు ఊరట



**న్యూఢిల్లీ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** మహారాష్ట్ర, జార్ఖండ్ తో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని 46 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో బిజెపి ప్రభంజనం కొనసాగింది. వివిధ రాష్ట్రాల్లో వివిధ పార్టీలకు కూడ్లా మంచి పలితాలు వచ్చాయి. దేశవ్యాప్తంగా జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో బిజెపి, దాని మిత్రపక్షాల ప్రభంజనం కొనసాగింది. మహారాష్ట్రలో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి 288 స్థానాలకు గాను 230కి పైగా సీట్లు సాధించింది. జార్ఖండ్, లో మాత్రం ఎగ్జిట్ పోల్ అంచనాలు తలకిందులై కాంగ్రెస్, జెఎంఎం కూటమి విజయం సాధించింది. ఇక్కడ బిజెపికి ఓటమి తప్పలేదు. ఇక 14 రాష్ట్రాల్లోని 46 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా పూర్తయింది. పలితాల్లో వివిధ పార్టీలకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ప్రారంభంలో ఎన్నికల సంఘం 48 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు ప్రకటించగా రెండు చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. తాజాగా వెటలువడిన ఎన్నికల ఫలితాల్లో ప్రియాంక గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానంలో చరిత్రాత్మక విజయం సాధించారు. ఆమె ఏకంగా 4 లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ క్రమంలో వయనాడ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ... ప్రజల నమ్మకానికి, స్నేహానికి ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

**అస్సాం ఉప ఎన్నికల ఫలితాలు 2024:** ధోలై - నిహార్ రంజన్ దాస్ (బిజెపి), సిడ్లి- నిర్మల్ కుమార్ బ్రహ్మ (UPPL), బోన్‌గైగావ్- దీప్తిమయి చౌదరి (AGP), బెహల్- దిగంత ఘటోవాల్ (BJP), సమగురి - దిప్లు రంజన్ శర్మ (BJP)

**బీహార్ ఉప ఎన్నికల ఫలితాలు 2024:** తరారి- విశాల్ ప్రశాంత్ (BJP), రామ్‌గఢ్- అశోక్ కుమార్ సింగ్ (BJP) ఇమాంగంజ్- దీప కుమారి (HAM(S)) బెలగంజ్- మనోరమ దేవి (JD(U))

**ఛత్తీస్‌గఢ్ ఉప ఎన్నికల ఫలితాలు 2024:** రాయ్‌పూర్ సిటీ సౌత్ - సునీల్ కుమార్ సోని (BJP).

**గుజరాత్ ఉప ఎన్నికల ఫలితాలు 2024:** వావ్ - ఠాకూర్ స్వరూప్‌జీ సర్దార్‌జీ (BJP)

**కర్ణాటక ఉప ఎన్నికల ఫలితాలు 2024 :** శిగ్గావ్ - యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ (INC) సండూర్- E అన్నపూర్ణ (INC) చన్నపట్న- C P యోగేశ్వర (INC)

**కేరళ ఉప ఎన్నికల ఫలితాలు 2024 :** పాలక్కాడ్- రాహుల్ మంకూటత్తిల్ (INC) చెలక్కర- UR ప్రదీప్ (CPIM)

**కేరళ పార్లమెంటరీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు 2024 :** వయనాడ్- ప్రియాంక గాంధీ (INC)

**మధ్యప్రదేశ్ ఉప ఎన్నికల ఫలితాలు 2024 :** విజయపూర్- ముఖేష్ మల్హోత్రా (INC) బుధ్ని - రమాకాంత్ భార్గవ (బిజెపి)

**మేఘాలయ ఉప ఎన్నికల ఫలితాలు 2024:** గంబెగ్రే- మెహతాబ్ చండీ అగిటోక్ సంగ్మా (NPP)

**మహారాష్ట్ర పార్లమెంటరీ నియోజకవర్గ ఉపఎన్నికల ఫలితాలు 2024:** నాందేడ్ - డాక్టర్ సంతుక్రావ్ మరోత్రావ్ హంబర్డే (బిజెపి)

**పంజాబ్ ఉప ఎన్నికల ఫలితాలు 2024:** గిద్దర్‌బాహా- హర్దీప్ సింగ్ డింపీ ధిల్లాన్ (AAP) దేరా బాబా నానక్- గురుదీప్ సింగ్ రంధవా (AAP) చబ్బేవాల్ ( SC)- డాక్టర్ ఇషాంక్ కుమార్ (AAP) బర్నాలా- కుల్దీప్ సింగ్ ధిల్లాన్ కాలా ధిల్లాన్ (INC)

**రాజస్థాన్ ఉపఎన్నికల ఫలితాలు 2024:** ఝుంఝును- రాజేంద్ర భంబూ (బిజెపి) రామ్‌గఢ్- సుఖవంత్ సింగ్ (బీజేపీ) దౌసా-దీన్ దయాళ్ (బీజేపీ) డియోలి- ఉనియారా- రాజేంద్ర గుర్జార్ (బిజెపి) ఖిన్వసర్ - రేవంత్ రామ్ దంగా (బిజెపి) సాలంబర్- శాంత అమృత్ లాల్ మీనా (బిజెపి) చోరాసి- అనిల్ కుమార్ కటారా (బిజెపి)

**సిక్కిం ఉపఎన్నికల ఫలితాలు 2024:** సోరెంగ్-చఖుంగ్ - ఆదిత్య గోలే (తమంగ్) (SKM) నామ్చి-సింగితాంగ్ - సతీష్ చంద్ర రాయ్ (SKM)

**ఉత్తరప్రదేశ్ ఉపఎన్నికల ఫలితాలు 2024:** కాటేహరి- ధర్మరాజ్ నిషాద్ (బిజెపి) కర్హల్- తేజ్ ప్రతాప్ సింగ్ (SP) కుందర్కి- రాంవీర్ సింగ్ (బీజేపీ) మీరాపూర్- మిథ్లేష్ పాల్ (RLD) ఘజియాబాద్ - సంజీవ్ శర్మ (బిజెపి) మజవాన్- సుచిస్మిత మౌర్య (బీజేపీ) సిషామౌ- నసీమ్ సోలంకి (SP) ఖైర్ - సురేందర్ దిలేర్ (బిజెపి) ఫుల్పూర్ - దీపక్ పటేల్ (బిజెపి)

**ఉత్తరాఖండ్ ఉప ఎన్నికల ఫలితాలు 2024 :** కేదార్‌నాథ్ - ఆశా నౌటియాల్ (బిజెపి) పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల ఫలితాలు 2024 సితై- సంగీతా రాయ్ (AITC) మదారిహత్ - జయప్రకాష్ టోప్పో (AITC) నైహతి- సనత్ డే (AITC) హరోవా- SK రబీయుల్ ఇస్లాం (AITC) మేదినీపూర్- సుజోయ్ హజ్రా (AITC)

# చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.571 కోట్ల కేటాయింపు

● రెండేళ్లలో 45 వేల ఎకరాలకు సాగునీరు



**హైదరాబాద్,నవంబర్ 23 (వార్తాప్రభ) :** మంథని శాసనసభ నియోగవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తయ్యాయి. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం నాడు ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది. చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు. గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది. మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి.

# రవాణా శాఖ లో ఆదాయాన్ని పెంచడానికి పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించాలి

● ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలి ● రవాణా శాఖ లో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు పూర్తి చేయాలి ● స్కూల్ బస్సుల పై నిరంతర తనిఖీలు నిర్వహించాలి ● 15 సంవత్సరాలు దాటిన స్కూల్ బస్సులను సీజ్ చేయాలి ● ఈవి పాలసీ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**హైదరాబాద్,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది సమీపిస్తుండటంతో ఆదాయాన్ని పెంచుకోవడానికి నిర్దేశించిన లక్ష్యాన్ని ఎంత వరకు చేరుకున్నామని స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. పలువురు అధికారుల పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా ఆదాయ అన్వేషణ చేయాలని సూచించారు. వచ్చే కొద్ది రోజుల్లో రెవెన్యూ పెంచుకున్న నివేదిక కనిపించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 62 రవాణా శాఖ కార్యాలయాల్లో ఉద్యోగుల పనితీరు ,కార్యాలయాలకు అవసరమైన కొత్త భవనాలు ,మౌళిక సదుపాయాలు ,డ్రింకింగ్ వాటర్ ,టాయిలెట్స్, సాంకేతిక పరిజ్ఞానం ,సీసీ కెమెరాల వినియోగం తదితర అవసరాలు పై 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ పై స్కూల్ లు కాలేజీలలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి స్కూల్ లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేయాలని ,కొత్తగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పనిసరి ఉండేలా విద్యాశాఖ తో మాట్లాడాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం యునిసెఫ్ సహకారం తీసుకోవాలని ఇటీవల ఒక స్వచ్ఛంద సంస్థ లైసెన్స్ పొందే ముందు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తామన్న వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన

● ప్రత్యేక శిబిరాలను పరిశీలించిన సీఈవో వివేక్ యాదవ్.



**విజయవాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025లో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల, విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలోని మాంటిస్సోరి మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రత్యేక శిబిరాలను శనివారం సీఈవో వివేక్ యాదవ్.. జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తదితరులతో కలిసి పరిశీలించారు. కొత్తగా ఓటు నమోదుతో పాటు సవరణలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్లో నమోదు ప్రక్రియను పరిశీలించారు. బీఎల్‌వో రిజిస్టర్లను పరిశీలించి.. సహాయ ఎలక్టోరల్ అధికారులు, సూపర్వైజర్లకు, బీఎల్‌వోలకు ఓటర్ల జాబితాకు సంబంధించిన వివిధ అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. 18-19 ఏళ్ల యువత నుంచి ఓటరు నమోదు అర్జీలు స్వీకరించారు. క్యాంపుల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. శని, ఆదివారం రెండు రోజుల పాటు పోలింగ్ స్టేషన్లలోని ప్రత్యేక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం సాయంత్రం 5 గంటల వరకు సేవలందిస్తాయని, బీఎల్‌వోలు అర్జీలు స్వీకరిస్తారని.. ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక క్యాంపులు, యువత ఓటర్లుగా నమోదు చేసుకునే విషయాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు తగు సూచనలు చేయాల్సిందిగా కోరారు. మార్పులు, చేర్పులు, అభ్యంతరాలకు సంబంధించి అందిన దరఖాస్తులను డిసెంబర్ 24వ తేదీలోగా పరిష్కరించి, 2025, జనవరి 6న తుది జాబితా ప్రచురిస్తారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

● పోలీస్ స్టేషన్ తనిఖీలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్




**పెడన,నవంబర్ 23 (వార్తాప్రభ) :** పెడన పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీసును ఏలూరు రేంజ్ ఐ జి పి జి.వి.జి అశోక్ కుమార్ శనివారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మన సూచన సలహాలు అందజేశారు.సాంకేతికతతో మిస్సింగ్ కేసులు ఛేదించాలన్నారు.ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలన్నారు. చిన్నారుల మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాజకీయ కులమత వర్గ జాతి మరియు ప్రాంతీయ విభేదాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడితే చట్ట ప్రకారం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపీఎస్ ఇతర పోలీసు అధికారులతో కలిసి మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఐజి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఆఫీసు యొక్క పరిసర ప్రాంతాలను వాటి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఈ వార్షిక తనిఖీలలో భాగంగా ఐ.జి పలు రికార్డులను పరిశీలించి ఆయా స్టేషన్ల పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులపై ఆరా తీసి, అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు సలహాలు అందించారు. ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. స్టేషన్ పరిధిలో దొంగతనాల కేసుల్లో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలని అనుమానాస్పద వ్యక్తులను వెంటనే ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో చెక్ చెయ్యాలని పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, మహిళలు చిన్న పిల్లలపై జరిగే నేరాలు కట్టడి చెయ్యాలని, చట్ట వ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించాలన్నారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సైబర్ నేరాల నియంత్రణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

● మొండి బకాయిలపై చర్యలు చేపట్టాలి

● రెవెన్యూ విభాగ అధికారులు,సిబ్బందితో కమిషనర్ భావన




**కాకినాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ఇంటి, కుళాయి పన్నుల వసూలుపై రెవెన్యూ విభాగా ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భావన రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన మాట్లాడుతూ 50 శాతం మేర ఉన్న పన్నుల బకాయి భారాన్ని తగ్గించాల్సిన బాధ్యత రెవెన్యు ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పై ఉందన్నారు. పన్నులు చెల్లించని వారికి తక్షణమే నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలన్నారు. మంచి నీటి కుళాయి పన్ను బకాయిలు రూ.16 కోట్లు, ఇంటి పన్నుల బకాయిలు రూ.25 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన వసూలు చేసి.. నూరుశాతం వసూలు చూపించాలన్నారు.ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.పన్నుల వసూలుపై వారంవారం సమీక్ష నిర్వహిస్తానని మెరుగుదల కనిపించాలని కమిషనర్ భావన సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగులకు దుప్పట్లు పంపిణీ



**మల్కాజిగిరి నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ఈ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి సభ్యులు ఏ. వి స్వామి, వారి కుటుంబ సభ్యులు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జి. ఎచ్. ఎమ్. సి కార్యాలయం వద్ద దుపట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారు స్వర్గసతులైన అయినప్పటికీ వారి సేవలు కొనసాగిస్తున్నారు ట్రస్ట్ సభ్యులు. మల్కాజిగిరి సత్య సాయి సేవా సభ్యులు ప్రతి ఏటా బాబా గారి పేరు మీద నిత్యావసర వస్తువులు దుస్తులు పుస్తలు బ్లాంకెట్స్ వంటి అనేక అనేక కార్యక్రమాలు చేస్తున్న వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాం. వారి కార్యక్రమలు ఎల్లపుడు ఇలాగే కొనసాగాలని నా మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్న. ఈ కార్యకమంలో ఏ. వి. దుర్గా ప్రసాద్, కనక దుర్గ, భవాని పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జాన్ కు కార్పొరేటర్ ఆర్థిక సాయం



**మల్కాజ్ గిరి నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి):** ఇటీవల పక్షవాతంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న జర్నలిస్ట్ జాన్ కు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు అండగా నిలిచారు. జాన్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు తమ వంతు సహాయంగా 15000 రూపాయలను ఆర్థిక సాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింగరావు మరియు శ్రీనివాసరావు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సమస్యలు పరిష్కరించండి

● జిహెచ్ఎంసి అధికారులకు బిజెపి నేత రవికుమార్ యాదవ్ వినతి



**శేరిలింగంపల్లి,నవంబర్ 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్,లింగంపల్లి డివిజన్ లలో రోడ్లు,డ్రైనేజీ సరిగా లేక మరియు అక్రమ కట్టడాల వలన ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు రోడ్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ,కొన్ని డివిజన్ల రోడ్లు చాల వరకు పాడైపోయాయని అలాంటి కాలనీలలో రోడ్లు వేయాలని , రోడ్ల పై మరియు ఖాళీ స్థలాలలో అక్రమంగా పుట్టుకొస్తున్న వ్యాపార సముదాయాలను అరికట్టాలని,అలాగే అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు,జోనల్ కమిషనర్ స్పందిస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని,సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్,రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన రెడ్డి సమాఖ్య నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు, నవంబర్ 23, (వార్తాప్రభ)**, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని హైదరాబాద్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో మణుగూరు రెడ్డి సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నాయకులు కలిసినట్లు శనివారం తెలిపారు. మణుగూరు మండలంలో రెడ్డి సంఘం భవన్ కు నిధులు మంజూరు చేయాలని, స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం మర్యాద పూర్వకంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శాలువా కప్పి, వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండల రెడ్డి సంఘం నాయకులు , ఉడుముల తిరుపతి రెడ్డి, సీరపు గణేష్ రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్మ వెంకటరెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాస రెడ్డి , జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కార్పొరేటర్ చిత్ర సుబ్రహ్మణ్యం ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ నాగరాణి,
**జవహర్ నగర్, నవంబర్, 23:(వార్తా ప్రభ )**

# ఏడాదిలోనే ప్రజలు మెచ్చే మార్పు!!

● 280 కోట్ల నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు ● ఎమ్మెల్యేగా గెలిచింది అభివృద్ధి చేయడం కోసమే ● మౌలిక సదుపాయాల కల్పనకై "అగ్రెసివ్ డెసిషన్స్" ● కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ కల్పనకై అలుపెరుగని కృషి ● రామగుండం ఇండస్ట్రియల్ ప్రాంతానికి మహర్దశ తీసుకొస్తా ● నర్సింగ్ కళాశాల అనుమతులతో మెడికల్ హబ్ నిర్మాణం ● పేదలకు కార్పొరేట్ విద్య కోసం యంగ్ ఇండియా - ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ● అర్బన్ డెవలప్మెంట్ అథారిటీతో ఉపాధి కల్పన ● 10వేల కోట్ల రూ. జెన్కో పవర్ ప్రాజెక్ట్ ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ఏడాదిలోనే ప్రజలు మెచ్చే మార్పు తీసుకువచ్చామని అన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తికావస్తున్న నేపథ్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివిధ అంశాలను క్లుప్తంగా వెల్లడించారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. 280 కోట్ల నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేస్తూ ఉన్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచింది అభివృద్ధి చేయడం కోసమే అని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకై "అగ్రెసివ్ డెసిషన్స్" తీసుకుంటున్నామని, అందులో భాగంగానే కూల్చివేతలు చేపడుతున్నట్లు వివరించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక కంపెనీలైన సింగరేణి, ఎన్టీపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్, సిమెంట్ ఫ్యాక్టరీలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన స్థానికులకే ఉద్యోగ అవకాసం కల్పించడానికి అలుపెరుగని కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామగుండం ఇండస్ట్రియల్ ప్రాంతానికి వందకు వందశాతం మహర్దశ తీసుకొస్తా అని తెలిపారు. ఉన్నటువంటి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల అనుమతులతో మెడికల్ హబ్ నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. పేదలకు కార్పొరేట్ విద్య కోసం యంగ్ ఇండియా %-% ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అనుమతులు నియోజకవర్గానికి రావడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీతో ఉపాధి కల్పన లభిస్తుంది అని అన్నారు. మీడియా సమావేశంలో రామగుండం మేయర్, కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, ముస్తఫా, నాయకులు గట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం!!

● ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తాం ● 235 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ ● ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం క్యాంప్ కార్యాలయంలో 235 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 35 లక్షల 27 వేల 260 రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందించే దిశగా ప్రజాపాలన నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో చేయూత ద్వారా 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ , గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్, మహాలక్ష్మి ద్వారా ప్రతి ఆడబిడ్డకు రాష్ట్రమంతా ఉచితంగా బస్సు సౌకర్యం, యువ వికాసం ద్వారా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు, రైతు భరోసా ద్వారా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు కళ్ళల్లో ఆనందాన్ని నింపే ప్రయత్నంలో భాగంగా సన్నబట్లను పండించిన రైతుకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. ఏడాది పాలన పూర్తి కాకముందే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అని తెలిపారు.

# ఆగమవుతున్న పసిపిల్లల పరిస్థితి!!

● ఆసుపత్రుల పాలు చేసిన గురుకుల పాఠశాల ఆహారం ● బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి ● మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ● మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆగమవుతున్న పసిపిల్లల పరిస్థితి చూస్తుంటే కడుపు తరుక్కుపోతున్నదని తీవ్ర ఆవేదన, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు రాష్ట్ర మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు శనివారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిర్పూర్ కాగజ్ నగర్ లోని గురుకుల పాఠశాల ఆహారం తిని అస్వస్థకు గురైన విద్యార్థినిని నేరుగా ఆసుపత్రిలో పరామర్శించి, డాక్టర్లను అడిగి తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో వీరు ఇరువురు మాట్లాడుతూ.... ఆసుపత్రుల పాలు చేసిన గురుకుల పాఠశాల ఆహారం ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాణ్యత లోపించినది అని ప్రశ్నించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడే విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు.

# స్థానిక ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

● ఇఫ్టూ(శ్రామిక స్పందన) జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్ పిలుపు.
● ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షతన జరిగిన స్థానిక అమరవీరుల సంస్మరణ సభ.



**జవహర్ నగర్, నవంబర్, 23:(వార్తా ప్రభ)** నవంబర్1 నుండి 30 వరకు గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించండని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా శనివారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక అమరవీరుల సంస్మరణ సభ జరిగింది2006, సెప్టెంబర్-6న బాలాజీనగర్, మోహన్ రావు కాలనీకి చెందిన బండి రమణక్క(పిఓడబ్ల్యూ-స్రీ శక్తి మహిళా సంఘం) మరియు బండి గోపాల్, సెప్టెంబర్-22న పాల్వంచ భూటకపు ఎన్ కౌంటర్లో అడ్డగుట్టకు చెందిన మోజేషన్న(ఇఫ్టూ), 2014, ఏప్రిల్-1 చెన్నాపురం మల్లక్క(పిఓడబ్ల్యూ), 2015, అక్టోబర్-2 వికలాంగుల కాలనీకి చెందిన ఎన్.సుదర్శన్(ప్లాట్ల సాధన పోరాట కమిటీ), 2016, మార్చి-28 నందమూరి నగర్ చెందిన గడిపే కమలక్క(పిఓడబ్ల్యూ) మరియు అడ్డగుట్టకు చెందిన ప్రగతిశీల ఆటో కార్మిక యూనియన్ మైసయ్యల సంస్మరణ సభ జరిగింది. 2024, నవంబర్-23న ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పెర్క సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ, ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్క్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరై ప్రసంగించారు. జవహర్ నగర్ ప్రాంతంలో అమరులు చూపిన దారిలో స్థానిక ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని బడిగే వెంకటేష్ పిలుపునిచ్చారు. మనిషిని మనిషి ప్రేమించే సమాజం కోసం, దోపిడీ, పీడన అణిచివేత, వివక్షత లేని సమసమాజ స్థాపనకోసం ఉద్యమించాలని కోరారు. అనంతరం సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, అమరవీరులకు ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, ఆదివాసి ప్రజలపై బస్తర్ ప్రాంతంలో జరుపుతున్న మానవ హననాన్ని వెంటనే ఆపి, కేంద్ర, రాష్ట్ర మిలటరీ, పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని, మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ పలు తీర్మానాలు చేశారు. యమునా, సరిత, రమేష్, కుమ్మరి మైసయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ నిర్మించే విధంగా మ్యాపింగ్ చేయాలి-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్ గిరి :నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జె. కె కాలనీ వడ్డెర బస్తీలో మంజూరైన బాక్స్ డ్రైన్ పనులు సరైన ప్రణాళిక లేకుండా అధికారులు మ్యాప్ చేశారని, దీనివల్ల చిన్న ఇండ్లు అంటే 50 గజాల రేకుల ఇండ్లకు నష్టం జరుగుతుందని, బాక్స్ డ్రైన్ గురించి తవ్వకాలు మొదలుపెడితే పక్కనే ఉన్న ఇండ్లకు సంబంధించిన పునాథులు కూలిపోయే అవకాశం ఉన్నదని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరారు. అధికారులతో కలిసి బాక్స్ డ్రైన్ నిర్మించే స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదల ఇండ్లకు నష్టం జరిగేలా బాక్స్ డ్రైన్ నిర్మించడం కుదరదని, నాలాలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించుకున్న వారిని ఉపేక్షించిన అధికారులు, మరి 50 గజాల స్థలంలో ఇండ్లు కట్టుకున్న పేద ప్రజలకు అన్యాయం చేయడం సమంజసం కాదని, ప్రజలకు నష్టం జరిగే ఏ ఒక్క పనికి కూడా నా సహకారం ఉండదని అన్నారు, ప్రత్యామ్నాయ మార్గం నుండి బాక్స్ డ్రైన్ నిర్మించే విధంగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. సత్యాలక్ష్మి, సీనియర్ నాయకుడు బద్దం పరశు రామ్ రెడ్డి, చందు, శేఖర్ గౌడ్, పేపేర్ సీను, సాయి గౌడ్, వడ్డెర రాజు తదితరులు ఉన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## కాలనీ వాసులు ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తా....

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







**శేరిలింగంపల్లి,నవంబర్ 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీ తదితర కాలనీల నుండి చందానగర్ వైపు వెళ్లి చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నెలకొన్న సమస్యను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధితదచీశీఅవగ అధికారులతో చర్చించి స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహదారులకు ఉపయోగపడేలా అండర్ బ్రిడ్జి ను అందుబాటులో ఉండే విధంగా తీసుకొచ్చారు. అందులో భాగంగా అండర్ బ్రిడ్జి వద్ద సీపేజ్ వల్ల వచ్చిన నీటిని తొలగించిన పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో పాటు తదితర కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సమస్యను మరల తలేత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టకి తీసుకువస్తే,ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు దుర్గం వీరేశం గౌడ్, పాపి రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ రాంబాబు,వార్డ్ మెంబర్ శ్రీకళ, కే లింగ రెడ్డి,సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, రమేష్, ప్రభాకర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,కుమారి, సుధారాణి,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యసాయి జన్మదిన వేడుకలు

పాల్గొన్న శాసనసభ్యులు అరికెపూడి గాంధీ , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





**శేరిలింగంపల్లి,నవంబర్ 23 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో గల భగవాన్ శ్రీ సత్య సాయి మందిర ప్రాంగణం నందు శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99 వ జన్మదినం సందర్భంగా జరిగిన మహా నారాయణ సేవ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు అన్న ప్రసాదాలు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ వడ్డించారు. ఈ కార్యక్రమంలోశ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు మరియు నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్,గంగాధర్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా

- మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజ్ గిరి నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి):** మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథ్ పురం ఆఫీసర్స్ కాలనీలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మైనంపల్లి హనుమంతరావు మాకు షెడ్డు వేయడానికి సహకరించి పార్కు అభివృద్ధికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, లోహిత్ రెడ్డి, వేంకటేశ్వర రావు, వంశీ వంశీ మోహన్, శ్రీనివాస్, సలీం, ఫారుక్, లోకనాథం, సంపత్ గౌడ్, మిర్యాల రామచందర్, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కౌన్ బనేగా మహారాష్ట్ర సీఎం..?

మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచీ మహాయుతి కూటమి మ్యాజిక్ చేస్తూనే ఉంది! ఎగ్జిట్ పోల్ ఫలితాల అంచనాలను మించి ఆధిక్యంలో దూసుకుపోతోంది. మరోపక్క కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అగాడీ చతికిలపడిపోయిందని అంటున్నారు. తాజా ఫలితాల అప్ డేట్ ప్రకారం... మహాయుతి కూటమి ఇప్పటికే 63 స్థానాల్లో విజయం సాధించగా, మరో 160 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ముంబైలోని బీజేపీ ఆఫీసుకు మిఠాయిలు వచ్చేశాయి. మరోపక్క బాణాసంచా, అగ్గి పెట్టెలు సిద్ధం చేసుకుని ఉన్నారని, డీజేలు వచ్చేస్తున్నాయని అంటున్నారు. ఈ సమయంలో మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరు అనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సమయంలో... 123 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్న భారతీయ జనతాపార్టీ నుంచీ సీఎం అభ్యర్థి ఉండే అవకాశాలు పుష్కలంగా ఉండొచ్చని అంటున్నారు. మరోపక్క ఎన్సీపీ నుంచి అజిత్ పవార్ పేరు తెరెపైకి వస్తోందని అంటున్నారు. ఈ సమయంలో స్పందించిన బీజేపీ నేత ప్రవీణ్ ధరేకర్... బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర కు కాబోయే సీఎం అని, ఆయనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని వెల్లడించారు. మరోవైపు ఆదివారం ముంబైకి బీజేపీ అగ్రనాయకత్వం పరిశీలకులను పంపనుందని అంటున్నారు. మరోపక్క మరాఠాలకు బ్రాండ్ అంబాసిడర్ ఉన్న ఏక్ నాథ్ షిండే నే మరోసారి ముఖ్యమంత్రి అవుతారంటూ ఎన్నికలకు ముందు జరిగిన ప్రచారాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ఏక్ నాథ్ షిండే మరాఠా గౌరవానికి చిహ్నంగా మారారని.. సాధారణ మరాఠా ఓటరు భావించడమే ఈ ఘన విజయానికి కారణం అని చెబుతున్నారు. ఇదే సమయంలో... ఎక్కువ సీట్లు వచ్చినవారే సీఎం కావాలని లేదంటూ షిండే చేసిన వ్యాఖ్యలను ప్రస్థావిస్తూ అజిత్ పవార్ సైతం పట్టు బిగించే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. అయినప్పటికీ... పార్టీ జాతీయ నాయకత్వానికి వేధియుడిగా ఉంటూ, ఆరెస్సెస్ మద్దతు ఉన్న ఫడ్నవీస్ పేరే ముందు వరుసలో ఉందని అంటున్నారు. ఈ సమయంలో వారు మయాయుతి కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారని అంటున్నారు. వాస్తవానికి ఈ నెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో గెలిచిన కూటమి మరో 72 గంటల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. దీంతో... ఈ రోజు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ లు భేటీ కానున్నారు.

## నిరాడంబరతకి నిదర్శనం

### ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం ఒక్క కొల్లు రవీంద్ర కే సాధ్యం



**మచిలీపట్నం నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం లో మంత్రిగా ఉంటూనే ఇటు బందరు ప్రజల సేవకునిగా ఏ చిన్న అవకాశం దొరికిన ప్రజలకు అందుబాటులో వుండే ఒకే ఒక్క నాయకుడు కొల్లు రవీంద్ర. ఉదయం మార్నింగ్ వాక్ లో ప్రజల నుండి పలు సమస్యలు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరించారు. గతంలో ఈయనపై అనేక విమర్శలు ఉన్న విమర్శలను పటాపంచలు చేసి ప్రజలకి దగ్గరవుతున్నారు. మంత్రి అంటే కార్యాలయంలోనే కలవాలి అనే నిబంధనలు సవరించి , ప్రజల సమస్యను వినడానికి ప్రజాక్షేత్రంలోనే కలిసి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిస్తున్న ఏకైక నాయకుడిగా కొల్లు గుర్తింపు పొందాడు.

## టిడిపి సభ్యత్వ నమోదు తో ప్రతి కుటుంబానికి భరోసా

### డాక్టర్ ఆకుపాటి వెంకటేష్



**కనిగిరి నవంబర్ 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణంలో, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, రెండవ ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్నారు. అందులో భాగంగా శనివారం అంకాలమ్మ వీధిలోని మత్స్యకార సోదరులకు టిడిపి సభ్యత్వ నమోదు ఇప్పించారు. ఈ సందర్భంగా మత్స్యకార సోదరులతో మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వంతో ప్రతి కుటుంబానికి భరోసా లభిస్తుందని, దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఇంటి పెద్ద కు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందని ఆకు పాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్ మత్స్యకార సోదరులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవ నామ ధ్యానము



భగవంతుని నామము
ధ్యానిస్తే పుణ్యము
మనసులు శుద్ధిచేసి
ప్రసాదించు మోక్షము
శక్తిగలది నామము
చేయకు నిర్లక్ష్యము
దోషాలు దిద్దుకున్న
శుభ్రమగును హృదయము
భగవంతుని సన్నిధి
అందరికీ పెన్నిధి
ఆశ్రయిస్తే గనుక
ఆనందం ఉన్నది
ఘనము దైవ నామము
నమ్ముకున్న క్షేమము
అనుకుంటే మాత్రం
అతిపెద్ద ఆశ్రయము
అశుభములు తొలిగించు
అద్భుతమైన నామము
మనశ్శాంతి కలిగించు
మహొన్నతం నామము
ఆ నామము తోడుగా
బ్రతుకులో ఉండగా
భయమేలనోయ్!దండగ
ప్రతిరోజూ పండుగ

**-గద్వాల సోమన్న,**
9966414580

## ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ.

**మచిలీపట్నం నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)**ఫోటో ఓటర్ల జాబితాను ఏలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పక్కాగా తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బిఎల్వోలను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన చల్లపల్లిలో ఎస్.ఆర్.వై.ఎస్.పి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 61,62, 63 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారాలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలలో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులపై దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నడుస్తున్నది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించాక ఏమైనా దరఖాస్తు ఫారంలు 6,7,8 వచ్చాయా అని కలెక్టర్ విచారించారు. దరఖాస్తులు ఏమీ రాలేదని, చాలామంది ఓటర్లు ఎక్కువగా ఆన్లైన్లోనే దరఖాస్తులు పెట్టుకుంటున్నారని బిఎల్వోలు కలెక్టర్ కు సమాధానం చెప్పారు. అనంతరం స్వచ్ఛ సుందర చల్లపల్లిలో భాగంగా ఏర్పాటుచేసిన సామూహిక టాయిలెట్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకు ఎంతమంది ఈ టాయిలెట్లను వినియోగించుకుంటున్నారని, ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అక్కడి



వాచ్ మ్యాన్ ను అడగగా రోజుకు 300 మంది దాకా వస్తుంటారని ఒక్కొక్కరి నుండి 5 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని ఇస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చల్లపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీలత బిఎల్వోలు ఎం గోపాలకృష్ణ జి రాజేంద్ర ఎం.ఆంజనేయులు ఆర్ ఐ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటు

- సంస్మరణ సభలో స్వాతంత్ర సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజి నివాళి
- ఉక్కు మహిళ నరసాయమ్మ పుస్తకావిష్కరణ

**విజయవాడ పశ్చిమ నవంబర్ 23: (వార్తా ప్రభ ప్రతినిధి)** స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటు అని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజి నివాళులర్పించారు. శనివారం దివంగత నరసాయమ్మ సంస్మరణ సభ విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న ఆమె స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన సత్యానంద యాజి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఈ సందర్భంగా ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన "ఉక్కు మహిళ నరసాయమ్మ" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యానంద యాజి మాట్లాడుతూ నరసాయమ్మ మృతితో దేశం యొక్క గొప్ప సమరయోధురాలిని కోల్పోయిందని నివాళులర్పించారు. నరసాయమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం నరసాయమ్మ తన వంతు కృషి చేశారని చెప్పారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారం కోసం నరసాయమ్మ కృషి చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి స్వాతంత్ర సమరయోధులకు 26 వేల రూపాయల పెన్షన్ వచ్చేలా కృషి చేశారని వివరించారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య



అనంతరం కూడా గోవా దీవుల విముక్తి పోరాటంలో నరసాయమ్మను జైలులో నిర్బంధించారని, ఆ సమయంలోనే ఆమె రాంపిళ్ల జయప్రకాష్ కు జన్మనిచ్చారని చెప్పారు. ఆమె జీవితం ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ,రాంపిళ్ల గౌరీ శివశంకర్, కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం జనరల్ సెక్రెటరీ మోత్కూరి వెంకటేశ్వరరావు, ఖమ్మం కు చెందిన సమరయోధులు వెంకటేశ్వరరావు, స్వాతంత్ర సమరయోధుల వారసులసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఈగల మల్లేశం, పంజాబ్ కు చెందిన ప్రిన్స్,ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, బైపిళ్ల చాముండేశ్వరి దేవి, తమ్మిన హనుమ, సయ్యద్ అప్పలస్వామి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ లు రామయ్య , పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో డ్రోన్ సర్వేలెన్సు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డ్రోన్ సర్వేలెన్సులో భాగంగా శనివారం నాడు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పారిశుధ్య సిబ్బందితో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో, సర్వే ద్వారా గమనించిన వ్యర్థాలను తొలగించుటకు 286 సచివాలయ సానిటరీ సెక్రటరీలతో సమావేశంలో డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగు ఎలా పరచాలి, వ్యర్థాలను ఎంత త్వరగా తొలగించాలి సెక్రటరీలు, సానిటరీ ఇన్స్పెక్టర్ల సమన్వయం ఎలా ఉండాలి లాంటి అంశాలపై చర్చించారు. డ్రోన్ల పర్యవేక్షణ ద్వారా పారిశుధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రోన్ గమనించిన వ్యర్థాలను, డ్రోన్ పర్యవేక్షణ బృందం వెంటనే సెక్రటరీలకు తెలియపరచాలని, సంబంధిత సచివాలయం సిబ్బంది వెంటనే స్పందించి ఆ వ్యర్థాలను తొలగించాలని, సమన్వయంతో పనిచేస్తే పారిశుద్ధ్య నిర్వాహనను మెరుగుపరచవచని అన్నారు. ప్రజలకు దోమల ఇబ్బంది కలగకుండా, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాసరావు, డ్రోన్ పర్యవేక్షణ బృందం, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్ తో అద్భుత ప్రగతి



**విజయవాడ పశ్చిమ నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాచార ప్రసార నైపుణ్యాల్లో సాధికారతను పెంచుకుని, వృత్తి నిర్వహణలో వాటిని అమలుచేయడం ద్వారా ఎంచుకున్న రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించవచ్చని ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్, అటిట్యూడ్-పాజిటివ్ బిహేవియరల్ మేనేజ్మె ంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపక-డైరెక్టర్ ప్రొఫెసర్ డి.వి. రమణ మూర్తి అన్నారు. కొత్తపేట, కె.బి.ఎన్. పి.జి కళాశాలలో శనివారం ఎం.బి.ఎ విద్యార్థులకు "కమ్యూనికే షన్ స్కిల్స్ అండ్ పాజిటివ్ యాటిట్యూడ్" అంశంపై గౌరవోపన్యాస కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమణమూర్తి మాట్లాడుతూ సమర్థమైన సమాచార ప్రసార



నైపుణ్యాలు, సానుకూల దృక్పథం కలిగిఉంటే వృత్తితో పాటు వ్యక్తిగత జీవితంలోనూ అనేక విజయాలు సాధించవచ్చున్నారు. కమ్యూనికేషన్ అంటే కేవలం సమాచారాన్ని అటూ ఇటూ పంపించడం కాదని, సమస్యల పరిష్కారానికి అదొక ఉత్తమమైన మార్గమని చెప్పారు. కొన్ని సందర్భాలను ఉదాహరణగా తీసుకుని, వాటిని అధిగమించేందుకు మార్గాలను, ఆచరణాత్మక చిట్కాలను సూచించారు. పాజిటివ్ యాటిట్యూడ్ కలిగిఉండటం అన్నిటికన్నా ముఖ్యమన్నారు. అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్ లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వాస్తవ జీవిత ఉదాహరణలతో ప్రొఫెసర్ మూర్తి చెప్పిన సమాధానాలు విద్యార్థులకు ప్రేరణ కలిగించాయి. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, పీజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్. వేంకటేష్ అతిథిని సత్కరించారు. ఎం.బి.ఎ విభాగాధిపతి ఎ. రవికిరణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గొట్టుముక్కల రఘురామరాజు ని సత్కరించిన టిఎన్ టియుసి నాయకులు



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 23, (వార్తా ప్రభ ప్రతినిధి):** బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా నియమితులైన టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గొట్టుముక్కల రఘురామరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన టి ఎన్ టి యు సి నాయకులు ఆయనను శాలువతో సత్కరించి మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జోన్ 1 ఇంచార్జ్ కోగంటి లెనిన్ బాబు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహనరావు పాల్గొన్నారు.

## బొమ్మసాని సుబ్బారావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా సీనియర్ నాయకులు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావుని శనివారం కలిసిన తెదేపా నాయకులు పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్లపూడి మాజీ సర్పంచ్ గా బొమ్మసాని దళిత బడుగు బలహీన మైనారిటీ వర్గాల ప్రజల శ్రేయోభిలాషిగా ఆయన చేసిన ప్రజా సేవలను పలువురు కొనియాడారు. బొమ్మసాని సుబ్బారావు ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్ (రాజు సోలంకి)తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళితరత్న పరిశ పోగు రాజేష్ లు బొమ్మసాని సుబ్బారావు కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సుబ్బారావు ఇంకా మునుముందు ఉన్నత స్థాయి కి ఎదగాలని,నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని సీనియర్ నాయకులు దీవెనలు అందించారు.

## ఘనంగా బొమ్మసాని జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ నాయకులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు జన్మదిన వేడుకలు శనివారం గొల్లపూడి లోని ఆయన స్వగృహంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి అభిమానులు, నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు గొల్లపూడి లోని బొమ్మసాని కార్యాలయానికి హాజరై వేడుకలు నిర్వహించారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ గొల్లపూడి లోని వారి కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని బొమ్మసానికి శుభాకాంక్షలు తెలిపారు

## రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



**రెడ్డిగూడెం నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ఈనెల 26 వ తేదీన జరిగే రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం వికాస్ కళాశాల, రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం కస్తూరిబాయి గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు భారత రాజ్యాంగం – ఆవశ్యకత అనే అంశంపై ప్రముఖ తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజు ద్వారా ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు సారధ్యంలో నిర్వహించారు. విజేతలకు ఈనెల 26 వ తేదీన జరిగే రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలకల కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు లిచాట్ల విజయకుమార్ తెలిపారు. ఈ వ్యాసరచన కార్యక్రమంలో రెడ్డిగూడెం వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ దాకారపు శ్రీనివాసరావు, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ తబిత, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

## 27 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట,

### పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని మరియు ప్రభుత్వ విప్ నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.

**కలిదిండి నవంబర్ 23 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం, పెదలంక గ్రామ పంచాయతీ, పెద పుట్లపూడి నందు,అభయ ఆంజనేయ స్వామి వారి 27.అడుగుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ , నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , మరియు కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం కూటమి నాయకులు మరియునర్సాపురం నియోజకవర్గం జనసేన,తెలుగుదేశం, బిజేపి కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వీరమహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చంద్రబాబుది కలల విజన్

-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 విజన్.. ఓ కలల విజన్ అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అధికారం ఐదేళ్ళే అని.. కానీ 2047 వరకు ప్రణాళికలతో బాబు ఊహా ప్రపంచంలో ఉంటూ నిర్వర్తించవలసిన బాధ్యతలను విస్మరిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక పేదలకు విద్య అందని ద్రాక్షగా మారిపోయిందన్నారు. మెడికల్ కాలేజ్ లు, అమ్మఒడి అటకెక్కాయన్నారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యం పాలైందని.. పేదల కోసం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం కనుమరుగయిందన్నారు. అలాగే పేదరిక నిర్మూలనలో నగదు బదిలీ ఏంతో కీలకమని.. అది చేయకుండా 2047 వరకు కలలు కనమని చెప్పటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇటువంటి ఊహాత్మక ప్రణాళికలతో ప్రజలకు కన్నీళ్లు తప్ప.. వారి జీవితాలలో ఎటువంటి మార్పు రాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాబు చెప్పిన పది సూత్రాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని.. గతంలో చెప్పిన విజన్ 2020 ఏమైందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. విజన్ పేరుతో ఆనాడు చంద్రబాబు చేసిన హడావుడి అంతా ఇంతా కాదని ఎద్దేవా చేశారు. మరలా ఇప్పుడు సూపర్ సిక్స్ హామీలపై ప్రజల దృష్టి మరల్చేందుకు పది సూత్రాలంటూ డ్రామాలాడుతున్నారన్నారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలన గూర్చి చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 2016 డిసెంబర్ నాటికి ఏపీలో 11.77 శాతం ఉన్న పేదరికం.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6.06 శాతానికి తగ్గిందని గుర్తుచేశారు. జనాభాలో 10 శాతం లోపే పేదలు ఉండాలన్న లక్ష్యాన్ని నవరత్నాల పథకాల రూపంలో గత ప్రభుత్వం సాధించిందని.. ఆ పథకాలను రద్దు చేసి పేదల ద్రోహిగా బాబు మారారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రావడంతోనే 2.65 లక్షల మంది వాలంటీర్లను రోడ్డున పడేసి.. ఉద్యోగ, ఉపాధి కల్పన అంటూ కబుర్లు చెబుతున్నారని దుయ్యబట్టారు. నీటి భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత అనేది ఉత్త మాటలే అని.. ఏపీ ప్రజల జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్లకు కుదించి బ్యారేజీగా మార్చిన ఘనత చంద్రబాబుది అని మల్లాది విష్ణు ఆరోపించారు. ఓ వైపు అన్నదాతల ఉసురుపోసుకుంటూ.. మరోవైపు చంద్రబాబు సాంకేతికత అంటూ కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులపై పైసా భారం పడకుండా ఐదేళ్ల పాటు ఉచిత పంటల బీమా పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని.. కూటమి ప్రభుత్వం వచ్చాక పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇంధన వనరుల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామన్న బాబు మాటలు ఒట్టి నీటి మూటలేనని మల్లాది విష్ణు అభిప్రాయపడ్డారు. రూ. 18 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారంతో రాష్ట్రంలో దాదాపు 50 లక్షల పేద కుటుంబాలను ఈ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేసిందని దుయ్యబట్టారు. సంపద సృష్టి అంటే ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడమేనా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త సేకరణ వాహనాలు కనిపించక నగరాలు, గ్రామాలలో ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోతుంటే.. చంద్రబాబు స్వచ్ఛాంధ్ర నినాదం ఎవరిని ఉద్ధరించడానికని నిప్పులు చెరిగారు. టెక్నాలజీ పేరుతో ఆడంబరాలకు పోతూ.. ఈ ప్రభుత్వం పేదలను ఆకలితో అలమటించేలా చేస్తోందని ఆరోపించారు. మాట్లాడితే 40 ఏళ్ల రాజకీయ జీవితం అని చెప్పే బాబు, నాడు ఆర్భాటంగా ప్రకటించిన విజన్-2020 తో సాధించిందేమిటో..? సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు చెప్పే మాయ మాటలు, చిలక జోస్యాలు నమ్మటానికి మరోసారి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని ఈ సందర్భంగా తెలియజేశారు.

## దాతల సాయంతో విద్యార్థులు ఉన్నతి సాధించాలి.



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదరాకాన్ని జయించటంతో పాటు విద్యార్థులు దాతల సాయంతో ఉన్నతి సాధించాలని, తద్వారా చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్ ఆర్ ఎస్ వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మాజేటి సతీష్, ఎస్ కే పి వి హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ బాడీ సభ్యులు వంకదారు వాసుదేవరావు చెప్పారు. ఇటీవల బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన హిందూ హై స్కూల్ విద్యార్థులకు వారు రెండు వేల నోట్ బుక్స్ ను శనివారం పంపిణీ చేశారు. పాఠశాల కార్యదర్శి కేఎల్వి మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తొలుత నోట్ బుక్స్ పంపిణీ చేసి వందమంది విద్యార్థులకు రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు నియమబద్ధ ప్రణాళికను అందజేశారు. గత ఏడాది పది పరీక్షల్లో స్కూలు ప్రథమ స్థాయిలో నిలిచిన లావణ్య కు ఇంటర్మీడియట్ ఫీజు నిమిత్తం పదివేల రూపాయలను కేఎల్వి మోహనరావు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుకంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల ప్రతినిధి బి బ్రహ్మేశ్వర రావు, సీనియర్ ఉపాధ్యాయులు జే ఆనందకుమార్, కే శ్రీనివాస్, డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, చెక్క జితేంద్ర వెంకటరమణ కుమార్, ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్రా ఫార్మసీ కాలేజ్ లో ముగిసిన ఔషధ వారోత్సవాలు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 23( వార్తా ప్రభ ప్రతినిధి):-**జాతీయ ఔషధ వారోత్సవాలు స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో శనివారం నాడు ముగిసాయి. సోమవారం నుండి శనివారం వరకు జరిగిన వారోత్సవాలలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు ముగింపు సందర్భంగా ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయ శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీరంగం ఎంతో ప్రాముఖ్యత కలిగిందని, మనిషి జీవన ప్రమాణం ఫార్మసీరంగంతో ముడిపడి ఉందని తెలిపారు. మనిషి ప్రాణాన్ని కాపాడే దివ్య ఔషధం తయారు చేసే ఘనత ఫార్మసీ రంగం మాత్రమే అని, ఈ రంగంలోకి వచ్చిన విద్యార్థులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం వారం రోజుల పాటు పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, వ్యాసరచన లాంటివివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జనార్దన్, వైస్ ప్రిన్సిపల్ ఎల్ మోహన్ కృష్ణ, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సమావేశంలో సమస్యలపై మాట్లాడిన చేజర్ల ఎంపీపీ తూమాటి



**చేజర్ల నవంబరు 23 (వార్తాప్రభ)** మండలంలోని పలు సమస్యలను శనివారం జరిగిన నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తుమాటి విజయభాస్కర్ రెడ్డి ప్రస్తావించారు. చేజర్ల ఆదురుపల్లి ప్రధాన రహదారి లో దక్షిణ కాలువ పై వంతెన ప్రమాద భరితంగా ఉందని తెలుపుతూ అదే కాలువలో అదే శాఖకు చెందిన లస్కర్ తూలిపడి మృతి చెందాడని సభ దృష్టికి తెచ్చారు. అలాగే మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాల సమస్య ఉందని చాలా ఏళ్ల క్రితం నాటిన నాటిన స్తంభాలు ప్రమాద భరితంగా ఉన్నాయంటూ నూతన స్తంభాలు కొరకు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించిన ఫలితం లేదని తెలుపుతూ సమస్యల పరిష్కారానికి ఎవరో చూపాలని సభలో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

# మహారాష్ట్ర ముఖ చిత్రం మార్చిన పవన్ కళ్యాణ్

● **మహారాష్ట్రలో కూడా ప్రతిపక్షాన్ని నామమాత్రం చేశాం - ఎంపీ బాలశౌరి**



**మచిలీపట్నం నవంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)**మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో రాజకీయ ముఖచిత్రాన్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మార్చారని, ఆయన ప్రచారం చేసిన ప్రతీ ప్రాంతంలో బీజేపీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ సాధించారని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన దేగలూరు, భాక్రా, లాతూర్, షోలాపూర్ నార్త్ , సెంట్రల్, బాలర్షా, చందాపూర్, పూణే కంటిన్మెంట్ , కస్బా ప్రాంతాలలో బిజెపి అభ్యర్థులు అత్యధిక మెజారిటీ సాధించారని తెలిపారు. పవన్ కళ్యాణ్ పట్ల మహారాష్ట్ర ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలు మరవలేమని ఆయన తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలలో ఎలా అయితే విజయం సాధించారో, అదేవిధంగా మహారాష్ట్ర లోనూ జరిగిందని, ఇక్కడ లాగానే అక్కడ కూడా ప్రతిపక్షం మట్టి కరిచిందని అన్నారు. ఇక్కడ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచినట్లే అక్కడ కూడా ప్రచారం చేసిన ప్రతీ నియోజక వర్గంలో గెలుపు సాధించివి అక్కడ కూడా 100 శాతం స్ట్రయిక్ రేటు సాధించారని ఆయన ప్రశంసించారు. పవన్ కళ్యాణ్ గారికి దేశం పట్ల, సమాజం పట్ల ఉన్న నిబద్ధతే ఆయన విజయ రహస్యం అని కొనియాడారు. నూతనంగా ఏర్పాటు కాబోతున్న మహారాష్ట్ర ప్రభుత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు

# మహారాష్ట్ర గెలుపుతో మిఠాయిలు పంచిన బిజెపి శ్రేణులు



**నందిగామ నవంబర్ 23 (వార్త ప్రభ):-** కాంగ్రెస్ పార్టీ అంచనాలను తలకిందులు చేస్తూ మహారాష్ట్రలో బిజెపి బంపర్ మెజార్టీతో గెలవడం ఆ పార్టీ ఆశల మీద నీళ్లు చల్లిందని బిజెపి నందిగామ నియోజకవర్గ నాయకులు అన్నారు. శనివారం కర్ణాటకలో తెలంగాణలో బిజెపి ఉందని కాబట్టి మహారాష్ట్రలో కచ్చితంగా బిజెపి వచ్చి తీరుతుందని అంచనాలు చేసినటువంటి కాంగ్రెస్ నాయకులు కర్ణాటక నుంచి తెలంగాణ నుంచి ఇప్పటి ముబ్బడిగా డబ్బులు పంపించి మహారాష్ట్రలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆలోచనను తలకిందులు చేస్తూ మహాకూటమి (బిజెపి ఎన్సిపి అజిత్ షిండే శివసేన) ఎంచుకున్నారని వారు అన్నారు. ఉద్ధవ్ శివసేన అధినేతలు కాంగ్రెస్ పార్టీతో కలవడంతో ఆ పార్టీ అధ్యక్షులు ఉద్ధవు థాక్రే సంజయ్ రౌతులాంటి వాళ్ళ మాటలు విని చెడిపోకుండా తక్షణమే తన సొంత రాజకీయం చేసుకొని ఆదిత్య థాక్రేకి మంచి దోవ చూపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీతో కలిసిన ప్రతివారు సొంతగా నష్టపోతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య,కో కన్వీనర్ శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ, మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు,పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు,చందర్లపాడు మండల అధ్యక్షుడు గుత్త బాలకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి తుటారి కృష్ణ, ఓబీసీ లక్ష్మణ్,రావురి రమేష్,పరస వెంకటేశ్వర్లు, వీసం రాఘవ, అనాసాగరం కృష్ణ, ఉడుతా శ్రీధర్, ఊటుకూరు సత్యనారాయణ, పతంజలి రాజు, వందేమాతరం అశోక్, అనుముల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురికి సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల అందజేసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ పశ్చిమ నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనారోగ్యం బారిన పడి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్(సీఎం రిలీ ఫ్ ఫండ్) చేయూతగా నిలుస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శనివారం ముగ్గురు లబ్దిదారులకి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ నైజాం గేట్ ప్రాంతంలో నివాసం వుండే షేక్ నాగుర్ ఇటీవల గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ యాంజియోప్లాస్టీ చేయించుకుని ఎంపి కేశినేని శివనాథ్ సాయం తో సి.ఎమ్.ఆర్.ఎఫ్ కి దరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు మంజూరైన రూ.37,292 చెక్కును షేక్ నాగుర్ కి ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. అలాగే సెంట్రల్ నియోజవర్గం 26వ డివిజన్ చుట్టుగుంట ప్రాంతంలో వుండే కోడి వెంకటేశ్వరరావు పేగుపూతతో బాధపడుతూ వైద్యం చేయించుకుని ఎంపి కేశినేని శివనాథ్ సాయం తో సి.ఎమ్.ఆర్.ఎఫ్ కి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజూరైన రూ.30,000 చెక్కును బాధితుడి తండ్రి కోడి నరసింహారావు కి ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. ఇటీవల గర్భసంబంధిత ఆపరేషన్ చేయించుకున్న కాకర్ల సునీతకు మంజూరైన రూ.40,644 చెక్కును ఆమె కుటుంబ సభ్యులకి ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులందుకున్న లబ్ధిదారులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవారి సేవలో వ్యాసరాజ మఠాధిపతి



**తిరుమల:నవంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల శ్రీవారిని వ్యాసరాజ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశ్రీశతీర్థ స్వామీజీ శనివారం దర్శించుకున్నారు. స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయం మహా ద్వారం వద్ద చేరుకున్న శ్రీవిద్యాశ్రీశతీర్థ స్వామిజీకి ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అయ్యప్ప స్వామి దేవస్థానంలో రాచూరి సురేష్ అన్నదాన

## కార్యక్రమాన్ని ప్రారంభించిన బైరెడ్డి, దారపనేని





**కనిగిరి నవంబర్ 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం రాచూరి సురేష్ ధర్మపత్ని భవ్య కుమార్తె లక్ష్మీ జాహ్నవి, కుమారుడు వెంకట్ మోక్షిత్ అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, శివమాల స్వాములకు శనివారం శాశ్వత అన్నదాన కార్యక్రమంలో భాగంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని అన్నపూర్ణాదేవి ఆహారశాలలో కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లు రాచూరి సురేష్ సన్నిహితులైన దారపనేని, బైరెడ్డి లకు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కంబాల రోశయ్య, ఒగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, పోశం నరసింహారావు అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహా స్వామి వారి సన్నిధిలో ఆకుపాటి దంపతులు



**కనిగిరి నవంబర్ 23 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లా లో ప్రసిద్ధి చెందిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో కార్తీక శనివారం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటీ వెంకటేష్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక శనివారం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం తో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని ఆకు పాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేసి, స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు.

## కైకలూరు నియోజకవర్గ గౌడ కార్తీక వనసమారాధనను విజయవంతం చేయాలి.



**మండవల్లి నవంబర్ 23 (వార్తా ప్రభ)** ఈ నెల 25న సోమవారం మండవల్లి మండలం,భైరవపట్నం గ్రామం,శోభనాద్రిపురం అగ్రహారం శివాలయం నందు నిర్వహించనున్న కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘ 20వ కార్తీక వన సమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు పిలుపునిచ్చారు. శనివారం భైరవపట్నం గ్రామంలో సమారాధన ఏర్పాట్లపై జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ,మంత్రి అనగాని సత్యప్రసాద్, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్,గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తిలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం నూతనంగా పదవులు పొందిన ముఖ్య అతిథులకు సత్కారం చేయనున్నట్లు పేర్కొన్నారు. కావున కైకలూరు నియోజకవర్గంలోని గౌడ సోదురులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి వన సమారాధన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘ నేతలు పరస ఏడుకొండలు, మన సమారాధన కమిటీ చైర్మన్ పడమట గణేష్ బాబు, కట్టా నాగబాబు, మేకా విజయ్, కట్ట జగన్ లు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీకి,ఎమ్మెల్సీ పదవికి జయ మంగళ వెంకటరమణ రాజీనామా.



**కైకలూరు నవంబర్ 23 (వార్తా ప్రభ)** వైసీపీ ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎమ్మెల్సీ పదవికి,వైసీపీ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి చైర్మన్ మోషన్ రాజుకు పంపారు. కాగా కైకలూరుకు చెందిన వెంకటరమణ గతంలో టిడిపిలో పనిచేశారు. గత ఎన్నికలకు ముందు ఆయన వైసీపీలో చేరి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడంతో ఆయన సైలెంట్ అయ్యారు. ఇప్పుడు పదవికి రాజీనామా ఎందుకు చేస్తున్నారు అన్న ప్రశ్నకు సమాధానంగా ఆయన వైసీపీలో ఉంటే ఎవరూ కూడా తనను లెక్క చేయలేదని జగన్ వద్దకు ఎప్పుడు వెళ్ళినా సజ్జల రామకృష్ణారెడ్డిని కలవమని ధనుంజయ రెడ్డిని కలవమని ఇలా కాలయాపన చేశారు. తప్ప తన సమస్యను ఏ రోజు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నా ప్రజలకు నేను ఏమి చేయలేకపోతున్నానని త్వరలో తన భవిష్యత్తు కార్యాచరణను అభిమానులను,కార్యకర్తలను కలిసి త్వరలో ఏ నిర్ణయం అన్నది చెప్తామని చెప్పారు.

# నరసాపురం లేస్ కు భౌగోళిక సూచిక (జిఐ) ఎంపికతో అంతర్జాతీయ గుర్తింపు

- దేశ వ్యాప్తంగా జిఐకు ఎంపిక చేసిన ఎనిమిది ఉత్పత్తులలో నరసాపురం లేసుకు స్థానం
- రేపు భౌగోళిక సూచి సర్టిఫికెట్ ను అందుకోనున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, నవంబర్ 23 (వార్తాప్రభ) :** భౌగోళిక సూచిక (జిఐ) ఎంపికతో నరసాపురం లేస్ కు అంతర్జాతీయ గుర్తింపు సాధించినట్లు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజి, బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 25న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. భారతీయ జౌళి పరిశ్రమలో చేతితో నేసిన, చేతితో తయారు చేసిన వస్త్రాలు దేశంలో భౌగోళిక సూచిక నమోదిత ఉత్పత్తుల పట్టికలో అగ్రగామిగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఎంపిక చేసిన 8 జౌళి చేతి ఉత్పత్తుల్లో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లేసు కూడా జిఐ గుర్తింపు లభించిందని, జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులతో వేలాది మంది నేత కార్మికులు, కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వగలుగుతామని నాగరాణి వివరించారు. స్థిరమైన మార్కెట్ అనుసంధానాన్ని అందించడానికి ఉపకరిస్తుందన్నారు. చేనేత ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ సహకారంతో జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 25న న్యూఢిల్లీలోని హోటల్ ఒబెరాయ్‌లో ఒక రోజు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్‌తో పాటు దేశంలో 70 కంటే ఎక్కువ జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులు ప్రదర్శించబడతాయని, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. జి.ఐ, పోస్ట్ జిఐ ఇనిషియేటివ్‌లపై చర్చించడం, ఈ ప్రత్యేకమైన ఉత్పత్తుల అభివృద్ధికి రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయడం సదస్సు ప్రధాన లక్ష్యం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, ఎగుమతిదారులు, జిఐ అధీకృత వినియోగదారులు, ఈపీసీల ప్రతినిధులు, పౌర సమాజ సంస్థలు, పరిశోధనా సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. “నరసపూర్ క్రోచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్” కు కేంద్ర జౌళి శాఖ నుండి జిఐ సర్టిఫికేట్‌ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ గుర్తింపుతో పాటు, రాష్ట్రంలో జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తుల్లో ఒకటిగా నిలవడానికి కారణమైన తయారీదారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం క్రీడల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే రాము

- ఏకగ్రీవంగా ఎన్నికైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ.. వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన యలవర్తి..
- నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి..





**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో క్రీడలకు అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని.. అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన గుడివాడ -ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా నియామక పత్రాలు అందజేసిన ఎలక్షన్ ఆఫీసర్.. అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ చైర్మన్ యలవర్తి, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము, రావి, పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. అ న్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించిన ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావడంలో మనందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సిడబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఎందరో మహానుభావులు పనిచేశారన్నారు. రాబోవు రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలను ప్రోత్సహించేలా విరివిగా క్రీడా పోటీలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు రావి సూచించారు. కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహానుభావులు ఆకాంక్షలకు అనుగుణంగా... యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ.. మట్టిలో మాణిక్యాలను గుర్తించేలా.. తమ కమిటీ పని చేస్తుందన్నారు. కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన అట్లూరి భవాని ప్రసాద్, గోగినేని వెంకటరత్నం, గుండిమెడ రాఘవేంద్రరావు, మున్నలూరి లక్ష్మణరావు, మాగంటి వీరభద్రరావు, ప్రవీణ్ కుమార్ జైన్, దోప్పలపూడి రవి, వల్లభనేని ప్రసాద్, పర్వతనేని రూపలావణ్య, పొట్లూరి వంశీ కృష్ణ, నర్రా రత్న శేఖర్, అట్లూరి శ్రీదేవి లను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు చింతయ్య, వీర్ల వెంకటేశ్వరరావు, వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్ మోహన్ రావు, పొట్లూరి కృష్ణారావు, అల్లాడ శ్రీనివాస్, నేషనల్ ఖోఖో రిఫరీ మడక ప్రసాద్, స్టేడియం జిమ్ కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉద్యోగులు, వివిధ క్రీడా విభాగాల కోచ్ లు, క్రీడాకారులు, కూటమి పార్టీల నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల రావి వంటి వ్యక్తులకు పదవులు ఇవ్వడం సముచితం.. కూటమి పార్టీల నేతలు

- వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే రావి..
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు ..





**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గా మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ రావి తనకు పెద్దన్నతో సమానమని, ఈ రోజు గుడివాడకు మంచి రోజని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా టిడిపి పునాదుల్లో రావి కుటుంబానిది చెరగని ముద్ర ఉందని రాష్ట్ర మంత్రులు పేర్కొన్నారు. విజయవాడ ఎన్ఎసి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సమావేశంలో రావి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. అనంతరం ఉమ్మడి కృష్ణాజిల్లా లోని రాజకీయ మంత్రులు, శాసనసభ్యులు, కూటమి నేతలు పాల్గొని రావి చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా నిబద్ధత గల రావి వంటి వ్యక్తులకు పదవులు ఇవ్వడం సముచితమని కూటమి నేతలు స్పష్టం చేశారు. 24 ఏళ్ళ రాజకీయ జీవితం లో పలు విజయాలు అందుకున్నానని ఎన్నో కష్టాలు చూశానని.. ఈ ప్రయాణంలో నాతో కలసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కార్పోరేషన్ చైర్మన్ రావి పేర్కొన్నారు. ముఖ్యంగా సియం చంద్రబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా కార్పోరేషన్ బాధ్యతలు నిర్వహిస్తూ రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తూ వారికి అవసరమైన ప్రతి ప్రాంతంలో గిడ్డంగులు నిర్మిస్తామని రావి తెలిపారు. కృష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, కేశినేని చిన్ని, ఎపిఎస్ ఆర్ టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మండలి బుద్ధ ప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు వంగవీటి రాధ, బూరగడ్డ వేదవ్యాస్, సామినేని ఉదయభాను, మాజీ జడ్పీ చైర్మన్ గద్దె అనురాధ, టిడిపి నేత నాగుల్‌మీరా, కార్పోరేషన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం రావిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ గుండిమెడ రాఘవేంద్రరావు, సీనియర్ నేత డా॥ గోర్జి సత్యనారాయణ, టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, కొల్లూరి సత్యనారాయణ, కుదరవల్లి టిడిపి పార్టీ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాల్, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పెన్నిధి సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము, సిడబ్ల్యుసి చైర్మన్ రావి లు.. కష్టకాలంలో ఆదుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు..





**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని ఎమ్మెల్యే గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గుడివాడ రూరల్, నందివాడ మండలాల పరిధిలోని 3 బాధిత కుటుంబాలకు ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావుతో కలిసి ఎమ్మెల్యే రాము రూ.3.65లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడు తూ పేద, మధ్యతరగతి వర్గాలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అనేక విధాలుగా ప్రభు త్వం అందిస్తున్న సహాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవా లని ఎమ్మెల్యే రాము సూచించారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రూరల్ మండలం మోటూరు గ్రామానికి చెందిన తాడిచెట్ల రమణకుమారికి రూ.1.02 లక్షలు.. బిల్లపాడు గ్రామానికి చెందిన చింత పుష్ప కుమారికు రూ.1.10లక్షలు.. నందివాడ మండలం వెన్ననపూడికి చెందిన సూరపనేని ఝాన్సీ రాణి లకు మంజూరైన రూ.1.62 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాము, రావి బాధిత కుటుంబాలకు అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న ప్రభుత్వానికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం పోటీలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ఈ నెల 15వ తేదీన గుడివాడ లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన చదరంగం పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థులు తమ ఘనమైన ప్రతిభను సాధించారని డా॥ కె.ఆర్ గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ పి. లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలలో జూనియర్స్ విభాగంలో పి. మోహిత ప్రథమ స్థానం మరియు నీ.హెచ్. శర్వానాధర్మ ద్వితీయ స్థానం మరియు సబ్ జూనియర్స్ విభాగంలో ఎమ్. వియాన్ ప్రథమ స్థానం మరియు ఆర్. గౌరి ఇషిత ద్వితీయ స్థానం లో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఇంతటి ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులను మరియు కోచ్ స్వర్ణలత లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# ఎలక్షన్ స్పెషల్ క్యాంపైన్ విజిట్ చేసిన కమీషనర్ శ్రీనివాసరావు..





**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ఎలక్షన్ స్పెషల్ క్యాంపైన్ డే రేపు అనగా 24వ తేది (ఆదివారం) కొనసాగుతుందని.. సదరు ఆవకాశమును ఓటర్లు సద్వినియోగం చేసుకొనవలసినదిగా మున్సిపల్ కమీషనర్ AERO శ్రీనివాసరావు కోరారు. మున్సిపల్ కమీషనర్ ~~బాజు~~ శ్రీనివాసరావు మరియు అసిస్టెంట్ కమీషనర్ AERO శ్రీనివాసరావు లు ఎలక్షన్ స్పెషల్ క్యాంపైన్ డేలో భాగంగా ఈరోజు 23వ తేదిన 38, 55, 56, 63, 64, 65, 66, 67, 68 & 60 మొదలగు పోలింగ్ స్టేషన్లను అకస్మిక తనిఖీలు చేశారు. ఈ క్రమంలో స్పెషల్ క్యాంపైన్ డేలో భాగంగా ఫోటో కరెక్షన్ మరియు ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేసినపుడు ఏమైనా తప్పులు వచ్చిన యెడల సదరు తప్పులను సవరణ చేయుటకుగానూ సదరు ఓటర్ల చేత అర్జీలను దాఖలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమములో బి.ఎల్.ఓలు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశ్రమల స్థాపన పై ఆసక్తిని పెంచుకోవాలి



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** విద్యార్థులు పరిశ్రమలపై ఆసక్తిని పెంచుకొని వాటి స్థాపనకు దృష్టి సారించాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్ అన్నారు. ఆ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మంగళగిరిలోని శాస్త్రిబామ్ పరిశ్రమలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారి పర్యటనను ప్రారంభించిన డాక్టర్ శరవణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమను తము మరింతగా అభివృద్ధి చేసుకోవటానికి కృషి చేయాలన్నారు. ఆ దిశగా ముందుకు అడుగులు వేసే క్రమంలో చుట్టూ ఉన్న పరిశ్రమలను పరిశీలించి అవగాహన పెంచుకోవాల న్నారు. సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్, ఉత్పత్తి అంశాలు వంటి అనేక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎంబీఏ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగటానికి కృషి చేయాలని సూచించారు. విభాగాధిపతి డాక్టర్ వీ విజయదుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వారివారి రంగాల్లో విజయం సాధించేందుకు ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్‌డీ జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

# “మహా” ఎన్నికల ఫలితాలపై సూరే గాంధీ హర్షం..



**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** మహారాష్ట్ర జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నేతృత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పట్ల మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూర్య లక్ష్మీనారాయణ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక రాజధాని మహారాష్ట్రలో అక్కడ ప్రజలు సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, తద్వారా మరింత అభివృద్ధికి ఎన్నిక బాసర వేస్తుందని అక్కడ ప్రజలు భావించారన్నారు. అందువల్లనే ఇంతటి ఘన మెజార్టీని ప్రజలు అందించారన్నారు. ఇక దేశంలో కాంగ్రెస్ పార్టీ దానికి వత్తాసు పలికే మిత్రపక్షాలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఈ ఎన్నికల ద్వారా రుజువైందని హర్షం వ్యక్తం చేశారు. బిజెపికి ఇంతటి మెజార్టీ కట్టబెట్టడంలో మన ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ కూడా హర్షిస్తున్నారని కొనియాడారు.

# ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం..

**గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారంగానే ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ కార్యాలయంలో ఆర్డిఓ మీడియాతో మాట్లాడారు.. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్లను స్వీకరించామన్నారు. సంయుక్త కార్యదర్శితో పాటుగా, 12 మంది కమిటీ సభ్యులకుగాను, వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానెల్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారని ఆర్డీవో బాలసుబ్రమణ్యం తెలియజేశారు. నామినేషన్ల స్క్రూటినీ అనంతరం వైస్ చైర్మన్ గా యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా కిలారపు రంగ ప్రసాద్, వారి ప్యానెల్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బాలసుబ్రమణ్యం మీడియాకు తెలియజేశారు.

# నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా-శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట,నవంబర్ 23 (వార్తాప్రభ) :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సూచించారు. జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సరఫరా లైనులను తాతయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో ఇప్పటివరకు త్రీఫేస్ లైన్ల ద్వారా కరెంటు సరఫరా అవుతున్నట్లు దీనివలన వర్షాలు గాలి దుమ్ములు వంటి సమయాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించే విధంగా ప్రతి గ్రామంలో కూడా గతంలో ఉన్న త్రీఫేస్ లైన్ ను తొలగించి ఆ స్థానాల్లో సింగిల్ ఫేస్ లైన్ ఏర్పాటు చేసి నిరంతరం కరెంటు ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోని మొత్తం 75 కిలోమీటర్ల 11 కెవి లైను సపరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 100 కె.వి, 63 కెవి, 25 కేవి గ్రామాలలో విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా ముందుగా వేదాద్రి గ్రామం తో పాటు షేర్ మహమ్మద్ పేట, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, పోలంపల్లి వంటి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం గుడివాడ నియోజకవర్గం, నందివాడ మండలం, రుద్రపాక గ్రామం ఉప సర్పంచ్ జంగం హృదయ రాజు మరియు గ్రామపార్టీ సభ్యులు తదితరులు కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షులు గుత్తికొండ శ్రీరాజబాబు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మోడీ పథకాలను చూసి మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బిజెపి పార్టీలో హృదయ రాజు తదితరులు పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్, పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ, మండల ఉపాధ్యక్షుడు సంగటి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,నవంబర్ 23 (వార్తాప్రభ) :**

# నేరాలు జరిగాక మునుపే జాగ్రత్తలు తీసుకోవాలి : డీఎస్పీ శ్రీహరి రాజు



**కిర్లంపూడి,నవంబర్ 23 (వార్తాప్రభ) :** నేరాలు జరుగక మునుపే ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించిన పోలీసులు ఏవైనా నేరాలు జరుగక మునుపే ప్రజలు అప్రమత్తతే వివిధ అంశాలపై అవగాహన పెంచుకో వడం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీసు అధికారి శ్రీహరి రాజు అన్నారు.కాకినాడ కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్దాపురం శ్రీహరి రాజు జగ్గంపేట సీఐ వై ఆర్ కె , ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు, సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,”బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ,సోషల్ మీడియాలో పరిచయాలు,ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని,కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం సైబర్ నేరాలపై అవగాహన వీడియోలను వాట్సప్ ద్వారా షేర్ చేశారు. సదరు వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై రిపోర్టు కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (cybercrime.gov.in) లో నమోదు చేయండి. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188